
هدية
HADIYAH



# ఉమ్ర యొక్క విధానము మరియు దాని ఆదేశాల గురించి సంక్షిప్త రూపము.

స్తుతులన్నీ సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కే మరియు మన ప్రవక్త అయిన ముహమ్మద్ పై,ఆయన కుటుంబముపై,ఆయన సహచరులందరి పై శుభాలు, శాంతి కురియుగాక.

**అమ్మా బాద్:**

ఇది ఉమ్రా విధానం గురించి సంక్షిప్తంగా రూపొందించిన ఒక సందేశం. ఇందులో, ఉమ్రా చేసేవారికి అవసరమైన ప్రధాన విషయాలను సవివరంగా తెలిపేందుకు మేము ఆసక్తిగా ఉన్నాము.

మరియు మేము అల్లాహ్ ను దానిని మహోన్నతుడైన ఆయన మన్నత కొరకు ప్రత్యేకించమని మరియు ముస్లింలందరికీ ప్రయోజనం చేకూర్చమని మేము అర్థిస్తున్నాము.

**ఇస్లామీయ విషయావళిని భాషలవారీగ అందించేందుకు సేవ చేసే సంఘం యొక్క శాస్త్రీయ కమిటీ**

## మొదటిగా
### ఆరాధన స్వీకరించబడటానికి అవసరమైన షరతులు

మహోన్నతుడైన అల్లాహ్ వద్ద ఆరాధన స్వీకరించబడాలంటే రెండు షరతులు తప్పనిసరి :

### 1 చిత్తశుద్ధి

ఆరాధనను కేవలం అల్లాహ్ యొక్క మన్నతను మరియు పరలోక ప్రతిఫలాన్ని ఆశిస్తూ చేయడం. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

"وما أمروا إلا ليعبدوا الله مخلصين له الدين حنفاء"

{మరియు వారికిచ్చిన ఆదేశం: "వారు అల్లాహ్ నే ఆరాధించాలని, పూర్తి ఏకాగ్ర చిత్తంతో తమ ధర్మాన్ని (భక్తిని) కేవలం ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలని,}

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: "నిశ్చయంగా కార్యాలు, కర్మలు వాటి సంకల్పాలపై ఆధారపడి ఉంటాయి 'ప్రతీ వ్యక్తికి అతని సంకల్పానుసారంగా ప్రతిఫలము లభిస్తుంది".

దీనిని బుఖారీ (1) మరియు ముస్లిం (1907) ఉల్లేఖించారు.


### 2 దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం ను అందులో ఈ విషయంలో మాటలతో మరియు చర్యలతో అనుసరించటం

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సెలవిచ్చారు: "ఎవడయినా మా ఈ ధర్మం విషయంలో దీనికి సంబంధించని కొత్త విషయమేదైనా ఆవిష్కరిస్తే అది త్రోసి పుచ్చబడుతుంది"

దీనిని బుఖారీ (2697),ముస్లిం (1718) ఉల్లేఖించారు. మరియు[1] ముస్లిం యొక్క ఇంకో ఉల్లేఖనం లో ఇలా ఉంది (1718): ఎవరైన న ఆదేశం లేని ఏదైన ఆచరణ (ధర్మం అనుకుని) చేస్తే అది తిరస్కరించబడును.



1- "అర్థం: ఆయన (అల్లాహ్) వైపు ముఖం చేసి, ఆయన ఆరాధనలో నిమగ్నమై, ఆయన తప్పఇతర వాటిని విస్మరిస్తూ ఉండటం." తఫ్సీర్ అస్-సఅదీ (పేజీ 538)



# **రెండవది:** ఉమ్రా యొక్క విధానం మరియు దాని నియమాలను నేర్చుకోవడం యొక్క ఆదేశం

ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అమలు చేసిన విధానం అనుసరించేలా, అల్లాహ్‌కు ఆరాధన చేయదలచినవాడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శకాన్ని నేర్చుకోవడం అవసరం. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనుషులను తనను అనుసరించటానికి, తన మార్గాన్ని పాటించటానికి ప్రేరేపించేవారు. మాలిక్ బిన్ హువైరిస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన హదీస్‌లో, ప్రవక్త **సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:**

"మీరు నన్ను ఏవిధంగా నమాజ్ పాటిస్తుండగ చూశారో ఆవిధంగా నమాజ్ పాటించండి"

దీనిని బుఖారీ ఉల్లేఖించారు (6008).

**జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం:** నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను యౌమున్నహర్ రోజున తన ఒంటెపై కూర్చొని రాళ్లు విసురుతూ చూశాను. ఆయన ఇలా చెప్పారు: "మీరు మీ హజ్ విధులను నాతోనే నేర్చుకోండి, ఎందుకంటే ఈ హజ్ తర్వాత నేను మరో హజ్ చేయగలనో లేదో నాకు తెలియదు."

దీనిని ముస్లిం ఉల్లేఖించారు (1297).

# మూడవది: ఉమ్రా యొక్క మహత్త్వం

ఉమ్రాకు రెండు విధాలుగా మహత్త్వం ఉంది: సాధారణమైనది మరియు ప్రత్యేకమైనది

## 1 సాధారణమైన మహత్త్వం:

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం, "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: «ఒక ఉమ్రా తర్వాత మరొక ఉమ్రా చేయటం వాటి మధ్య జరిగిన పాపాలన్నిటికీ పరిహారం అవుతుంది. మరియు మబ్రూర్ (ఆమోద ముద్రపడిన) హజ్ కు ప్రతిఫలం స్వర్గం తప్ప మరేమీ లేదు.»

దీనిని బుఖారీ (1773) మరియు ముస్లిం (1349) ఉల్లేఖించారు.

---

## 2 అబ్దుల్లాహ్ ఇబ్నె మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం:

అబ్దుల్లాహ్ ఇబ్నె మస్'ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం:

"హజ్ మరియు ఉమ్రాను పర్యాయంగా కొనసాగించండి; అవి లోహాన్ని శుద్ధి చేసే అగ్ని వంటి విధంగా పేదరికాన్ని మరియు పాపాలను తొలగిస్తాయి. మరియు స్వీకరించబడిన హజ్‌కు ప్రతిఫలం స్వర్గం తప్ప మరేదీ కాదు."

దీనిని తిర్మిజీ (810) మరియు నసాయీ (2631) ఉల్లేఖించారు.[2]

---

మరియు రమజాన్‌లో ప్రత్యేక మహత్త్వం: **అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం** :

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: రమదానులో చేయబడే ఉమ్రా నాతో హజ్ చేయడానికి సమానం.[3]

బుఖారీ (1863) మరియు ముస్లిం (1256) ఉల్లేఖించారు.

2-ఇది లోహాలను శుద్ధి చేసే అగ్నిపథాన్ని సూచిస్తుంది, ఇది కంసాలులు మరియు బంగారం-వెండి పనివారు ఉపయోగించే నిప్పు స్థలం. (అల్-తమ్హీద్ - ఇబ్న్ అబ్దిల్ బర్ 15/102)

3-అంటే: "నా వెంట హజ్ చేసిన దానితో సమానం అవుతుంది" అని మరొక రివాయత్‌లో వచ్చింది

هدية
HADIYAH

# ఉమ్రహ్ విధానం



# మొదటగా: మీఖాత్ ల ఆదేశాలు

1-మీఖాత్‌లు: అనేవి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించిన ప్రదేశాలు. హజ్జ్ లేదా ఉమ్రా చేయదలచిన వ్యక్తి ఇక్కడ నుంచి ఇహ్రాం ధరించాలి

---

2-అందువలన, ఎవరు ఈ మీఖాత్‌లలో దాటి హజ్జ్ లేదా ఉమ్రా చేయాలని ఉద్దేశించి వెళితే, అతనికి అక్కడే ఇహ్రాం ధరించడం తప్పనిసరి. ఇహ్రాం లేకుండా దాటి వెళ్లడం అనుమతించబడదు

---

3-ఈ మీఖాత్ ల కంటే మక్కాకు సమీపంగా ఉన్నవారి కోసం, వారి మీఖాత్ వారి స్థలమే అవుతుంది. అందువల్ల, వారు హజ్జ్ లేదా ఉమ్రా చేయాలనుకుంటే, అదే స్థలం నుండి ఇహ్రాం ధరించాలి

---

4-మక్కానివాసులు మరియు అక్కడ నివసించే వ్యక్తులు హజ్‌కు మక్కానుండే ఇహ్రాం కట్టుకోవాలి. ఉమ్రా కోసం, వారు 'హిల్' (హరం పరిధికి బయట ఉన్నప్రాంతం)కు వెళ్లి అక్కడ నుండి ఇహ్రాం కట్టుకోవాలి, ఉదాహరణకు తన్యీమ్ లేదా అలాంటి ప్రదేశాల నుండి

5- విమానంలో ఉన్నవారు మీఖాత్‌కు సమాంతరంగా వచ్చినప్పుడు ఇహ్రాం ధరించాలి. అందువల్ల, వారు ముందుగా సిద్ధంగా ఉండాలి మరియు మీఖాత్‌కు చేరుకునే ముందు ఇహ్రాం వస్త్రాలను ధరించాలి. మీఖాత్‌కు చేరుకున్న వెంటనే ఇహ్రాం సంకల్పం చేసుకోవాలి. అయితే, విమానం వేగంగా ప్రయాణించే కారణంగా మీఖాత్‌ను దాటిప్రోయే పమాదం ఉంటే, భద్రత కోసం కొద్దిగా ముందుగా తల్బియా చెప్పడం ఉత్తమం. మక్కాఎయిర్‌పోర్ట్ లో దిగిన తరువాత్ర ఇహాం ధరించడం అనుమతించబడదు



هدية
HADIYAH

# రెండవది
# ఇహ్రాం యొక్క విధానం మరియు దాని నియమాలు

## ఇహ్రాం కట్టుకోవడానికి ఉద్దేశించిన వ్యక్తి క్రింది విషయాలు చేయటం ధర్మబద్ధమైనవి

1-స్నానం చేయడం (ఘుస్ల్), ఇది పురుషులు మరియు స్త్రీలు రెండింటికీ ఒక ఖచ్చితమైన సున్నత్ (సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆచారం). ఇది ఋతుస్రావం ఉన్న స్త్రీలు (హాయిద్) మరియు ప్రసవం తర్వాత ఉన్న స్త్రీలు (నుఫసా) కూడా చేయాలి

---

2-ఇహ్రాం కట్టుకునే ముందు, వ్యక్తి తన తల మరియు గడ్డంపై అత్యుత్తమమైన సుగ్రంధ దవ్యాలను (అత్తరు, ఆయిల్ లేదా ఇతర సుగంధాలు) ఉపయోగించాలి. ఇహ్రాం కట్టుకున్న తర్వాత కూడా ఈ సుగంధం శరీరం పై మిగిలి ఉండటం ఎటువంటి హాని కలిగించదు. అయితే, స్త్రీలు సుగంధ ద్రవ్యాలను ఉపయోగించకూడదు, ఎందుకంటే ఆ వాసనను పరాయి పురుషులు పీల్చకూడదు



3-ఇహ్రాం బట్టలు ధరించడం: ఇది ఇజార్ (కింది భాగానికి బట్ట) మరియు రిదా (పై భాగానికి బట్ట) కలిగి ఉంటుంది. ఇవి తెల్లని, స్వచ్ఛమైన లేదా కొత్త బట్టలుగా ఉండటం సున్నత్. స్త్రీలు తమ ఇష్టానుసారం బట్టలు ధరించవచ్చు, కానీ అలంకరణను ప్రదర్శించకూడదు. అయితే, వారు నిఖాబ్ (ముఖం కప్పే బట్ట) మరియు చేతి తొడుగులు (గ్లౌజ్) ధరించకూడదు. వారు తమ ముఖం మరియు చేతులను ఇతర సందర్భాలలో కప్పుకోవాలి

4- ఇహ్రాం కట్టుకునే ముందు ఒక నమాజ్ (సలాత్) చేయడం, అది ఫర్జ్ (తప్పనిసరి ప్రార్థన) అయినా లేదా నఫిల్ (ఐచ్ఛిక ప్రార్థన) అయినా, ఇది ఒక సున్నత్ (సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆచారం). అయితే, ఇది తప్పనిసరి కాదు

---

5- అతను ఇలా చెబుతాడు: "లబ్బైక అల్లాహుమ్మ ఉమ్రా", మరియు ఎవరైనా ఇతరుడి తరఫున ఉమ్రా చేస్తుండితే ఇలా చెబుతాడు: "లబ్బైక అల్లాహుమ్మ ఉమ్రతన్ అన్ ఫులాన్ (ఫలానీ వ్యక్తి తరఫున ఉమ్రా)

---

6- ఒక వ్యక్తి ఇహ్రాం కట్టుకునే సమయంలో తన యాత్రను పూర్తి" చేయడానికి ఏదైనా అడ్డంకి వస్తుందని భయపడితే, అతను ఇహ్రాం కట్టుకునే సమయంలో ఒక షరతు (షర్త్) విధించవచ్చు. అతను ఇలా చెప్పవచ్చు: '(... మరియు ఏదైనా అడ్డంకి నన్ను ఆపివేస్తే, నేను ఆపబడిన చోటనే ఇహ్రాం నుండి విముక్తి పొందుతాను.)' అతను ఈ షరతు విధించిన తర్వాత, ఏదైనా అడ్డంకి వస్తే, అతను ఇహ్రాం నుండి విముక్తి పొందవచ్చు మరియు అతనిపై ఎటువంటి పరిహారం లేదు

---

7- అతడు ఎక్కువగా తల్బియా చెప్పాలి: "లబ్బైక అల్లాహుమ్మ లబ్బైక, లబ్బైక లా షరీక లక లబ్బైక, ఇన్నల్ హమ్ద వన్నిఅమత లక వల్ముల్క్, లా షరీక లక్". పురుషుడు దీన్ని గొంతెత్తి చెప్పాలి. అలాగే మహిళ కూడా చెప్పాలి, కాని పరాయిపురుషుల సమక్షంలో అంతగా పైకి చెప్పకూడదు. ముఖ్యంగా, స్థితిగతులు మారినప్పుడు (ఎత్తైన ప్రదేశానికి ఎక్కినప్పుడు, దిగినప్పుడు, రాత్రి రావడం లేదా పగలు రావడం) తల్బియాను ఎక్కువగా చదవడం ఉత్తమం[4]

---

4-"లబ్బైక్" అనే మాట యొక్క అర్థం: దీని అర్థం: "నేను నీ పిలుపుకు మరలా మరలా ప్రతిస్పందిస్తున్నాను, ఓ నా ప్రభువా!" ఇది ఒక వ్యక్తి అల్లాహ్ పిలుపుకు జవాబు ఇవ్వటం, ఆయన ఆదేశాలను అనుసరించడం, ఆయనకు విధేయత చూపడాన్ని సూచిస్తుంది. "ఇన్నల్ హమ్ద వన్నిఅమత లక వల్ముల్క్" అనే వాక్యం యొక్క అర్థం: "అల్-హమ్దు" అంటే: పరిపూర్ణమైన స్తుతులను ప్రేమతో మరియు గౌరవంతో అల్లాహ్‌కు సమర్పించుట. దీనిని మరల మరల చెప్పడం "గొప్పతనాన్ని" సూచిస్తుంది. "అన్-నిఅమా" అంటే: అల్లాహ్ తన దాసులపై చూపించే అనుగ్రహం, అంటే కావలసినదాన్ని ఇవ్వడం, అప్రియమైన దాన్ని తొలగించడం. "వల్ముల్క్" అంటే: సర్వాధికారం నీకే. అల్లాహ్ మాత్రమే యాజమాన్యం కలవాడు. "లా షరీక లక్" అనే మాట యొక్క అర్థం: ఎవ్వరూ అల్లాహ్‌కు ఏ విషయంలోనూ భాగస్వాములు కారని అర్థం. అల్లాహ్ మాత్రమే పరిపూర్ణ గుణాలతో, యాజమాన్యంతో, సృష్టితో, వ్యవస్థాపనతో, అర్హతతో కూడిన ఏకైక దేవుడు. (మూలం: "మజ్మూఅ ఫతావా వ రసాయిల్ అల్-ఉసైమీన్" (22/96) నుండి సంక్షిప్తం.)

8- తల్బియా చేసే సమయం: ఉమ్రా: ఇహ్రామ్‌లో ప్రవేశించిన నాటి నుండి తవాఫ్ ప్రారంభించే వరకూ తల్బియా చదవాలి.

---

9- ఇహ్రామ్‌లో ఉన్నవారు, తమ ఇహ్రామ్‌ను ముగించే వరకు ఇహ్రామ్ నిషేధితమైన పనులను చేయకుండా జాగ్రత్తగా ఉండాలి.

# మూడోవది : తవాఫ్ విధానము

1- ఇహ్రామ్ ధరించినవాడు మస్జిద్ అల్ హరామ్‌లో ప్రవేశించినప్పుడు, అతను తన కుడి కాలు ముందుగా ఉంచి, మస్జిద్‌లో ప్రవేశించే దుఆ చదవటం సున్నత్. అందులో అత్యంత సరైనది: "అల్లాహుమ్మఫ్తహ్ లీ అబ్వాబ రహ్మతిక" (అల్లాహ్, నాపై నీ కృపా ద్వారాలను తెరువు).
ఈ దుఆ ఏదైనా మస్జిద్‌లో ప్రవేశించినప్పుడు చెప్పవచ్చు, ఇది కేవలం మస్జిద్ అల్ హరామ్‌కు ప్రత్యేకమైనది కాదు.

---

2- మరియు అతను తవాఫ్ చేయడం ప్రారంభించాలనుకుంటే, అతను "ఇజ్తిబా" చేస్తాడు.ఇజ్తిబా యొక్క విధానం ఏమిటంటే: అతను తన శాలువా మధ్య భాగాన్ని తన కుడి అరచేతి కింద ఉంచుతాడు మరియు దాని రెండు చివర్లను ఎడమ భుజంపై వేస్తాడు. తవాఫ్ పూర్తి అయిన తర్వాత, అతను తన శాలువాను తవాఫ్‌కు ముందు ఉన్న విధంగా వేసుకుంటాడు, ఎందుకంటే ఇజ్తిబా యొక్క స్థలం తవాఫ్ మాత్రమే.



3- అతను హజ్రుల్ అస్వద్ వైపుకు వెళ్ళాలి, తన కుడి చేతితో తాకి ముద్దు పెట్టుకోవాలి. తాకడం సాధ్యం కాకపోతే: కుడి చేతితో తాకి, చేతిని ముద్దు పెట్టుకోవాలి, అది కూడా సాధ్యం కాకపోతే, కర్ర లేదా ఇతర వస్తువుతో తాకి, దానిని ముద్దు పెట్టుకోవాలి. ఇవేమీ సాధ్యం కాకపోతే, హజ్రుల్ అస్వద్‌ను ఎదురుగా నిలబడి, కుడి చేతితో దిశచూపు చేయాలి. ఈ సమయంలో చేతిని ముద్దు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. అత్యుత్సాహంతో ఇతరులను నెట్టివేయడం, నష్టపరచడం మంచిది కాదు. ప్రయత్నించేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఉండటం ఉత్తమం.

4- హజ్రుల్ అస్వద్ ను తాకేటప్పుడు లేదా దాని వైపుకు సైగ చేసేటప్పుడు "అల్లాహు అక్బర్" అని చెప్పాలి.

5- తదనంతరం కుడివైపు తిరిగి కాబా తన ఎడమవైపు ఉండేలా తవాఫ్ ప్రారంభించాలి. రుక్నుల్ యమానీ వద్ద చేరుకున్నప్పుడు, దాన్ని తాకాలి కానీ ముద్దుపెట్టుకోవద్దు. తాకడం సాధ్యపడకపోతే, దానిని తాకటానికి ప్రజలను తోసుకోవద్దు లేదా దాని వైపుకు సైగ చేయకూడదు.

---

6- రుక్నుల్ యమానీ మరియు హజ్రుల్ అస్వద్ మధ్యలో ఈ దుఆ పలకాలి : రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖినా అజాబన్నార్ (ఓ మా ప్రభువా మాకు ఇహలోకములో మంచిని,పరలోకములో మంచిని ప్రసాధించు మరియు మమ్మల్ని నరక శిక్ష నుండి రక్షించు.)

---

7- మరియు ప్రతిసారీ హజర్-ఎ-అస్వద్ దగ్గరకు వచ్చినప్పుడు, చేతితో దాని వైపు సైగ చేస్తూ "అల్లాహు అక్బర్" (అల్లాహ్ గొప్పవాడు) అని పలకాలి.

---

8- మిగతా తవాఫ్ లో తమకు ఇష్టమైన అల్లాహ్ స్మరణలను,దుఆలను మరియు ఖుర్ఆన్ పారాయణమును చేయాలి.

9- సున్నత్ ఏమిటంటే, తొలి మూడు ప్రదక్షిణలలో మాత్రమే రమల్ చేయాలి. రమల్ అంటే, అడుగులను దగ్గరగా పెట్టి వేగంగా నడవడం. మిగతా నాలుగు ప్రదక్షిణలలో రమల్ లేదూ, అలవాటు ప్రకారం సాధారణంగా నడవాలి.

10- కబట్టి, తవఫ్‌ను పూర్తిచేసిన తరువత,మఖమె ఇబ్రహీం వైపుకు వెళ్లి ఇలా చదవలి :

(وَاتَّخِذُوا مِنْ مَقَامِ إِبْرَاهِيمَ مُصَلًّى)

ఇబ్రహీమ్ నిలబడిన చోటును మీరు నమజ్ చేసే స్థలంగ చేసుకోండన్న విషయాన్ని (జ్ఞాపకం చేసుకోండి).
ఆ తరువత, అక్కడ సధ్యమైనంతవరకు, దని వెనుక రెండు రకతులు నమజు చదవలి. అది సధ్యం కకపోతే, మస్జిద్‌లో ఎక్కడైన చదవలి. మొదటి రకతులో ఫతిహ తర్వత

(قُلْ يَا أَيُّهَا الْكَافِرُونَ)

సూరతుల్ కఫిరూన్ చదవలి.
రెండవ రకతులో ఫతిహ తరువత

(قُلْ هُوَ اللَّهُ أَحَدٌ)

సూరతుల్ ఇఖ్లాస్ చదవలి.

# నాల్గవది : సయీ విధానం

1- తవఫ్ మరియు ఆ తర్వతి రెండు రకతులు పూర్తైన తర్వత, అతను సయీకోసం సయీ చేసే ప్రదేశమునకు వెళ్లాలి. సఫ దగ్గరికి చేరుకున్నప్పుడు ఇలా చదవలి :

(إِنَّ الصَّفَا وَالْمَرْوَةَ مِنْ شَعَائِرِ اللَّهِ)

(సఫ మర్వలు నిశ్చయంగ అల్లాహ్ యొక్క చిహ్నలు) ఆ తరువత అల్లాహ్ ప్రరంభించిన స్థలం నుండే నేను కూడ ప్రరంభించుచున్నను అని పలకలి.



2- తర్వాత, అతను సఫా పైకి ఎక్కి కాబా లేదా దాని దిశను చూస్తాడు. అతను ఖిబ్లాకు అభిముఖమై అల్లాహ్‌ను ఏకైకుడిగా ప్రకటించి, అతన్ని గొప్పవాడిగా పేర్కొంటాడు. అతను ఈ దువా చదువుతాడు:

«لا إله إلا الله وحده لا شريك له، له الملك وله الحمد، وهو على كل شيء قدير، لا إله إلا الله وحده، أنجز وعده، ونصر عبده، وهزم الأحزاب وحده»،

(అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు, ఆయన ఒక్కడే. ఆయనకు సరి సమానులు లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు, ఆయన ఒక్కడే. ఆయన తన వాగ్దానాన్ని నెరవేర్చాడు. తన దాసునికి సహాయం చేశాడు, ఆయన ఒక్కడే శత్రు వర్గాలను చిత్తుగా ఓడించాడు.) ఈ మాటలను మూడుసార్లు పునరావృతం చేయాలి మరియు ప్రతి సారి మధ్యలో దుఆ చేయాలి.

---

3- ర్వాత, అతను సఫా నుండి మర్వా వైపుకు సాధారణంగా నడుస్తూ వెళ్లాలి. గ్రీన్ లైట్(ఆకుపచ్చ సూచకం) దగ్గరికి చేరుకున్నప్పుడు, వేగంగా పరుగెత్తాలి. రెండో గ్రీన్ లైట్ దగ్గరికి చేరుకున్న తర్వాత, మళ్లీ సాధారణంగా నడవాలి. మహిళలకు ఈ వేగంగా పరుగెత్తడం సున్నత్ కాదు.

---

4- కాబట్టి, అతను మర్వా చేరుకున్నప్పుడు, సఫాలో చేసిన విధంగా చేయడం ధర్మబద్ధంగా నిర్ణయించబడింది (పేరాగ్రాఫ్ సంఖ్య 2).

---

5- తర్వాత, అతను మర్వా నుండి సఫా వైపుకు సాధారణంగా నడుస్తూ వెళ్లాలి. గ్రీన్ లైట్ (ఆకుపచ్చ సూచకం) దగ్గరికి చేరుకున్నప్పుడు, వేగంగా పరుగెత్తాలి. రెండో గ్రీన్ లైట్ దగ్గరికి చేరుకున్న తర్వాత, మళ్లీ సాధారణంగా నడవాలి.

---

6- ఈ విధంగా ఏడు ప్రదక్షిణలు పూర్తవుతాయి. సఫా నుండి మర్వాకు వెళ్లటం ఒక ప్రదక్షిణ మరియు మర్వా నుండి సఫాకు మరలటం ఇంకొక ప్రదక్షిణ అవుతుంది.



7- సయీలో తమకు ఇష్టమైన అల్లాహ్ స్మరణలను,దుఆలను మరియు ఖుర్ఆన్ పరాయణమును చేయాలి.

## ఐదవది : శిరో ముండనం,జుట్టు కత్తిరించే విధానం

1- ఉమ్రా చేసే వ్యక్తి తన తవాఫ్ మరియు సయీని పూర్తి చేసిన తర్వాత, అతను పురుషుడైతే, తన తల మొత్తం ముండనం చేయించుకోవాలి లేదా జుట్టు కత్తిరించుకోవాలి. సున్నత్ ఏమిటంటే, గుండు చేయడం లేదా జుట్టు కత్తిరించుకోవడం తల మొత్తం పై అమలుచేయాలి.

2- గుండు చేయడం (హల్క్) జుట్టు కతితిరించుకోవటం (తక్సీర్) కంటే ఉత్తమం. అయితే, హజ్ సమీపంలో ఉంటే, మరియు తలమీద మళ్లీ వెంట్రుకలు పెరిగేందుకు సమయం ఉండకపోతే, కేవలం జుట్టు కత్తిరించుకోవటం ఉత్తమం.

3- స్త్రీ విషయంలో, ఆమె తన జుట్టు చివర్ల నుండి ఒక అంగుళం అంత పరిమాణంలో కత్తిరించుకోవాలి.



# ఇహ్రామ్ ధరించిన వ్యక్తిపై గల నిషేధాలు

## ఇహ్రామ్ యొక్క నిషేధితాలు అవి

1- శిరోముండన చేయడం, కేశాన్ని కత్తిరించడం లేదా పీకడం, శరీరంలోని ఏ భాగం నుండైనా.

2- రెండు పాదాల లేదా రెండు చేతుల గోర్లు పూర్తిగా లేదా కొంత కత్తిరించడం.

3- "తలను శరీరమునకు దగ్గరగా ఉండే ఏదైనా వస్తువుతో కప్పడం, ఉదాహరణకు: టోపీ, గుత్త, పాగా, లేదా తలపై రిడా (పై బట్ట) వేయడం, లేదా రుమాలు, బ్లాంకెట్, కార్డ్‌బోర్డ్, లేదా ఇతర ఏదైనా కప్పడం ఉద్దేశ్యంతో ఉపయోగించే వస్తువు. ఇది పురుషులకు మాత్రమే వర్తిస్తుంది, స్త్రీలకు కాదు."

4- సధరణంగ శరీరనికి సరిపడి కుట్టిన దుస్తులను ధరించడం, ఉదహరణకు: కుట్టిన దుస్తులు, ప్యంట్లు, కుర్త,దస్తనలు, గ్లోవ్స్. ఇది పురుషులకే ప్రత్యేకం, స్త్రీలకు వర్తించదు.

- నికబ్, బుర్క లేద నికబ్‌తో సమనమైన ముసుగు ధరించడం నిషిద్ధం. అయితే, పరయి పురుషుల సమక్షంలో స్త్రీ తన ముఖన్ని సధరణంగ వడే ముఖవరణంతో కప్పుకోవలి. ముఖం తగిలిన పరవలేదు. కనీ ముఖన్ని తగలకుండ ప్రత్యేకమైన వస్త్రన్ని (అడ్డు పెట్టుకునే వస్త్రన్ని) ఉపయోగించడం షరియత్ పరంగ ప్రమణిక ఆధరంతో సమర్థించబడదు.

- హజ్ లేద ఉమ్రలో గల స్త్రీకి గ్లౌవ్స్ (కోవగుర్తులు) ధరించడం నిషిద్ధం. అయితే, పరయి పురుషుల సమక్షంలో తన చేతులను కప్పుకోవడం అవసరం, దీని కోసం ఆమె చేతులను అబయలో లేద ఇతర వస్త్రల్లో ఉంచుకోవచ్చు.

5- శరీరనికి లేద ఇహ్రమ్ వస్త్రలకు సుగంధద్రవ్యలను ఉపయోగించడం నిషిద్ధం.

6- అరణ్యపు వేటప్రణిని వధించడం, లేద వేటడడం (చంపకపోయిన) నిషిద్ధం.

7- తన కొరకు లేద ఇతరుల కొరకు వివహ సంబంధము నిశ్చయించడం నిషిద్ధము.

8- నికహ్ చేయటం నిషిద్ధం.

9- సంభోగనికి దరితీసే క్రియలు, ఉదహరణకు ముద్దుపెట్టుకోవడం, శృంగర భవంతో స్పర్శించడం, నిషిద్ధం.

10- జిమ అంటే స్త్రీ మర్మంగములో సంబోగించడం.

**మరియు అల్లహ్ కు బగ తెలుసు. మరియు అల్లహ్ మన ప్రవక్త అయిన ముహమ్మద్ పై,ఆయన కుటుంబముపై శుభలను,శంతిని కలిగించుగక.**

ఉమ్రా కార్యాచరణ సంక్షిప్త వివరణ (చివరి పేజీ కవర్ పేజీలో ఉంది)



1- అల్-ఇగ్తిసల్:-షరీఅతు బద్ధమైన స్నానం.

2- సుగంధ ద్రవాలు పూసుకోవడం.

3- ఇహ్రామ్ దుస్తులను ధరించటం

4- ఇహ్రామ్ అంటే (హజ్,ఉమ్రా విధుల) ఆచరణలలోకి ప్రవేశించే సంకల్పం చేయుట.

5- తల్బియ

6- కబాగృహ ప్రదక్షిణలు.

7- ఇమామ్ వెనుక రెండు రకాతుల నమాజు చదవటం

8- సఫా మరియు మర్వాల మధ్య సయీ చేయడం.

9- శిరో ముండనం లేదా వెంట్రుకలు కత్తిరించటం

HADIYAH
HAJI & MU'TAMR'S GIFT

هدية
هدية الحاج والمعتمر

www.hadiyah.org.sa